నేడే వసంత పంచమి

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 13 : సరస్వతీ దేవి జన్మించిన మాఘశుద్ధ పంచమి రోజు వసంత పంచమి పండుగ నిర్వహిస్తారు. శ్రీ పంచమి, మదన పంచమి అని కూడా అంటారు. ఈ రోజు వసంత రుతువు ప్రారంభమవుతుంది. శ్రీ పంచమిని దేశంలో విశిష్టంగా జరుపుకుంటారు. సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారికి పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు చేస్తారు. అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తారు.

శ్రీ పంచమి.. మదన పంచమి..

సరస్వతీ దేవిని మాఘ పంచమి రోజు శ్రీ పంచమి పేరిట ఆరాధిస్తారు. సర్వ విద్యలకూ ఆధారమైన వాగ్దేవి వద్ద పుస్తకాలు, పెన్నులు పెట్టి చిన్నా పెద్దా తేడా లేకుండా మొక్కుకుంటారు. సంగీత, నృత్య సాహిత్యాలకూ ఈ దేవి మూలం కాబట్టి, నృత్య కేళీ విలాసాలతో స్తుతిస్తారు. సరస్వతీ దేవిని జ్ఞాన ప్రాప్తి కోసం ఆరాధించాలని బ్రహ్మ వైవర్త పురాణం చెబుతున్నది. శ్రీ పంచమి రోజు సరస్వతిని ఆరాధించే విధివిధానాలను నారధుడికి శ్రీ మన్నారాయణుడు వివరించినట్లు దేవీ భాగవతం చెబుతున్నది. మాఘమాసం శిశిర రుతువులో వసంతుని స్వాగత చిహ్నంగా శ్రీ పంచమిని భావిస్తారు.

నేడు ప్రేమికుల దినోత్సవం..

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 13 : ప్రేమ అనేది రెండక్షరాల పదమే అయినా అన్నిటికీ మించింది. అన్నిటినీ ఎంచినది. దానికి ఎంతో మహత్తు ఉన్నది. తరాలు మారినా కొనసాగుతూనే ఉంటుంది. మైమరిపిస్తూనే ఉంటుంది. స్వచ్ఛతకు, ఇష్టానికి మారుపేరైన ప్రేమకు ఇప్పటికీ ప్రతి ఒక్కరి హృదయాలను మెలివేస్తూ, ప్రత్యేకతను చాటుకుంటూ సృష్టితో పాటు ప్రయాణిస్తూనే ఉంటుంది. ప్రేమకు నిలువెత్తు నిదర్శనమైన ప్రేమికుల రోజు వచ్చిందంటే చాలు.. యువతకు ముఖ్యంగా ప్రేమలో తేలియాడుతున్న వారి ఆనందం మాటల్లో చెప్పలేనిది. 'ప్రేమికుల దినోత్సవం' ఇంగ్లిష్‌లో 'వాలెంటైన్స్ డే' గా పిలుస్తూ యువత వేడుకలు నిర్వహిస్తుంటుంది. యేటా ఫిబ్రవరి 14న వాలంటైన్స్‌డే ను జరుపుకుంటారు.

యువతా అధైర్యం వద్దు..

ముఖ్యంగా యువత.. తమ ఆలోచనలు ప్రతిబింభించే ఇతరులపై, ఇతర కారణాలతో ఆకర్షితులవుతుండడం సహజం. కళాకారులు, ఉద్యమకారులు, ప్రజాకార్యక్రమాల్లో పాల్పంచుకునే సందర్భాల్లో ఒకరినొకరు ఇష్టపడడం, ప్రేమ కాస్తా పెళ్లివైపు దారి తీయడం తరచూ జరుగుతూనే ఉంది. ప్రేమించుకోవడంలో ఉన్న ధైర్యం చాలా యువకులు, పెళ్లి వచ్చే వరకు వెనుకకు వెళ్తున్నారు. పెద్దవారిని ఎదిరించే ధైర్యం లేక, తాము ప్రేమించిన వారిని విడిచి ఉండలేక మనస్తాపంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఇటీవల కూడా ప్రేమ విఫలమై బలవంతపు మరణాలకు పాల్పడిన వార్తలు ఇటీవల పత్రికల్లోనూ దర్శనమిచ్చాయి. ప్రేమకు కులం లేదు, మతం లేదు, అంటూ ప్రగల్భాలు పలికే పలువురు.. కులాలు, మతాల పేరిట ప్రేమికులను విడగొడుతుండడంతో యువత మనస్తాపం చెందుతున్నది. ఆర్థిక సమస్యలతో జీవితాన్ని వెళ్లదీయలేక, తల్లిదండ్రుల మాటలు కాదనలేక జీవితాలకు స్వస్తి పలుకుతున్నారు. భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాల్సిన యువత తమ విలువైన ప్రాణాలను ప్రేమ పేరుతో బలి చేసుకోవద్దని పలువురు మేధావులు కోరుతున్నారు.

కిక్‌బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ

సర్టిఫికెట్ అందుకుంటున్న సంజీవ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 : 6వ వాకో ఇండియా అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో చంద్రవెల్లి గ్రామానికి చెందిన రాచకొండ సంజీవ్ ప్రతిభ చూపాడు. ఈ నెల 7 నుంచి 11 వరకు న్యూ ఢిల్లీలోని కేడీ జాదవ్ ఐజీఐ ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ రెఫరీ డిప్లమా సర్టిఫికెట్‌ను అందుకున్నారు. సంజీవ్‌ను వాకో ఇండియా కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు సంతోష్ కేజగర్వాల్, వాకో ఇండియా కిక్ బాక్సింగ్ చీఫ్ సురేశ్‌బాబు, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌ను అభినందించారు.

సీఎమ్మార్ లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వద్దు

- క్రిమినల్ కేసులతో పాటు మిల్లులు సీజ్ చేస్తాం
- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, ఫిబ్రవరి 13 : జిల్లాలో రైసు మిల్లులకు కేటాయించిన సీఎమ్మార్ లక్ష్య సాధనలో నిర్లక్ష్యం చేస్తే క్రిమినల్ కేసులతో పాటు మిల్లు సీజ్ చేస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్, జిల్లా పౌరసంబంధాల అధికారి వాజిత్, రైసుమిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు కాంతయ్యతో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైసుమిల్లర్ల సంఘం నాయకులు యాజమానులను సమన్వయం చేసుకుంటే నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయవచ్చాన్నారు. జిల్లాలోని రైసుమిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలు కేటాయించగా 73 శాతం పూర్తయ్యిందని, అలసత్వం, నిర్లక్ష్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు మిల్లులు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. 2022-23కు ఖరీఫ్‌నకు సంబంధించి సీఎస్‌సీ కింద 17058 మెట్రిక్ టన్నుల రారైస్ మిల్లులకు కేటాయించగా 16,835 మెట్రిక్ టన్నుల సీఎమ్మార్ పూర్తి చేశారని, ఎఫ్‌సీఐ కింద 33,171 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయించగా 17,692 మెట్రిక్ టన్నులు, 29,225 మెట్రిక్ టన్నుల రారైస్ కేటాయించగా 24,367 మెట్రిక్ టన్నుల సీఎమ్మార్ పూర్తయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు తరలిన నాయకులు

సభలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల నాయకులు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 13 : మరో జలసాధన ఉద్యమం కోసం బీఆర్ఎస్ అధినేత మంగళవారం నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు మంచిర్యాల నుంచి పలువురు పార్టీ నాయకులు తరలివెళ్లారు. తెలంగాణ ఉద్యమం, పదేళ్ల పరిపాలన, జలసాధన ఉద్యమం, రాబోవు రోజుల్లో మరే ఉద్యమం చేపట్టినా కేసీఆర్ వెంటే తామంతా ఉంటామని ఉద్యమ నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయమైన హక్కులను కాపాడేందుకు కేసీఆర్ సమరశంఖం పూరించారని, కృష్ణానదిపై ప్రాజెక్టులను కాపాడడం కోసం ఉద్యమం తప్పదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వెళ్లిన వారిలో దామోదర్, ఆశీర్ విల్సన్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు కొనసాగించాలి

చెన్నూర్, ఫిబ్రవరి 13 : చెన్నూర్ పట్టణంలో కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన పలు అభివృద్ధి పనులను కొనసాగించాలని చైర్‌పర్సన్ అర్చనాగిల్డా కోరారు. ఈ మేరకు కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని పలు కాలనీల్లో మురుగుకాలువలు, అంతర్గత రహదారుల నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం టీయూఎఫ్ ఐడీసీ గ్రాంట్ ద్వారా రూ.28 కోట్లు మంజూరు చేసిందన్నారు. పనులు కొనసాగుతున్న తరుణంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేసిందని పేర్కొన్నారు. దీంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పనులను తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు జగన్నాథుల శ్రీనివాస్, జోడు శంకర్, దోమకొండ అనిల్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, మహేందర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సమ్మెలో పాల్గొనవద్దు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 13 : ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొనరాదని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి కోరారు. సమ్మెతో కార్మికులకు సంబంధం లేదని, ఆ డిమాండ్లు కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఈ సమ్మెలో పాల్గొనరాదని సూచించారు. సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లక్షాల సాధనకు కృషి చేయాలని కోరారు.

క్యాలెండర్ల విడుదల

నస్పూర్, ఫిబ్రవరి 13 : తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం 2024 క్యాలెండర్‌ను జిల్లా పౌరసంబంధాల అధికారి సంపత్‌కుమార్ మంగళవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, కోశాధికారి శ్రీనివాస్, మహిళా విభాగం కార్యదర్శి తారాబాయి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి పనులకు భూమి పూజ

భూమిపూజ చేస్తున్న రిటైర్డ్ అధికారి విజయ్‌కుమార్

తాండూర్, ఫిబ్రవరి 13 : అచ్చలాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన రిటైర్డ్ సెంట్రల్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఇంజినీర్ చెల్లప్ప విజయ్‌కుమార్ తన సొంత ఖర్చులతో (రూ.6 లక్షలు) పలు అభివృద్ధి పనులకు మంగళవారం హెచ్ఎం జయప్రకాశ్‌తో కలిసి భూమి పూజ చేశారు. విజయకుమార్ గతేడాది రూ.30 వేలతో సైన్స్ మెటీరియల్ అందించారు. అలాగే రూ.70వేలతో బాలికల మూత్రశాలలపై రేకులు వేయించారు. ఆయనకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని హెచ్ఎం తెలిపారు. ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్, రవి, పీఈటీ బెల్లం శ్రీనివాస్, సత్యనారాయణ, శీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

మేకలకు పోస్టుమార్టం

జైపూర్, ఫిబ్రవరి 13 : మండలంలోని ఇందారం గ్రామంలో సోమవారం సాయంత్రం రసాయనాలు కలిసిన నీళ్లు తాగి మృతి చెందిన మేకలకు పశు వైద్యాధికారులు మంగళవారం పోస్టుమార్టం నిర్వహించారు. రసాయనాలు కలిసిన నీరు తాగడం వల్లే మేకలు చనిపోయినట్లు నిర్ధారించారు. అస్వస్థతకు గురైనవాటికి వైద్యం అందించి, ప్రాణాపాయం లేకుండా కాపాడారు. నజీర్‌పల్లె సమీపంలోగల కాంట్రాక్టర్ యూసుఫ్ ఇటుకల బట్టీ వద్ద నీళ్లు తాగి మేకలు మృతి చెందిన విషయం విధితమే. ఇందుకు ఇక్కడ అనధికారికంగా ఏర్పాటు చేసిన ఆయిల్ తయారీ కేంద్రంలోని వాటర్ ట్యాంకుల్లో నుంచి బయటకు వదిలిన రసాయనాలు కలిసిన నీళ్లే కారణమని వైద్యులు నిర్ధారించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఈ ప్లాంట్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. కాగా, భాదితులకు నష్టపరిహారం అందిస్తామని సంబంధిత ప్లాంటు యాజమాన్యం హామీ ఇచ్చినట్లు తెలిపారు.

విజయవంతం చేయాలి

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 13 : ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో మంగళవారం మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో పాల్గొని సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాయమల్లు, మధు, నర్సయ్య, యాకూబ్‌లున్నారు.

పోస్టర్ల విడుదల..

నెన్నెల, ఫిబ్రవరి 13 : గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా ఐకేపీ వీఏవోలు సీసీ కమలాకర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. వీఏవోల సంఘం మండలాధ్యక్షుడు సమ్మయ్య, మల్లేశ్, కోట శంకర్, భాగ్య, పోశమల్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 13 : శ్రీరాంపూర్‌లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సీపీఐ నస్పూర్ పట్టణ సహాయ కార్యదర్శి లింగం రవి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పరీక్షలంటే భయం వీడాలి

బెల్లంపల్లి రూరల్, ఫిబ్రవరి 13 : విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని వీడాలని, ఒత్తిడి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయని ప్రముఖ ఉపన్యాసకులు, మోటివేటర్ మద్దివేని అర్జున్ సూచించారు. కాసిపేట సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రణాళికా ప్రకారం సమయాన్ని వృథా చేయకుండా ఎలా చదవాలో మెలకువలను విద్యార్థులకు తెలిపారు. పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకోవాలని, క్రమశిక్షణ వల్ల జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తీర్మానం సర్కారుకు పంపించాలి

మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 13 : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ.వెయ్యి వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకున్నదని, అందుకు అనుగుణంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి సర్కారుకు పంపించాలని యూనియన్ గౌరవ అధ్యక్షుడు బానేశ్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో చైర్మన్ రావుల ఉప్పలయ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి నర్సయ్య, సుమన్, అశోక్, రత్నం, దుర్గమ్మ, తిరుమల, సుగుణ, రాయమల్లు, లింగయ్య, రాంచందర్, రమేశ్, నగేశ్, సది పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్ల విడుదల

జన్నారం, ఫిబ్రవరి 13 : ఖమ్మం జిల్లాలో మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించే సీపీఐ(ఎంఎల్) జాతీయ మహా సభ పోస్టర్లను మండలంలోని చింతగూడ గ్రామంలో ప్రజాపంథ జిల్లా కమిటీ సభ్యుడు పురం శెట్టి బాపు ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్మికులు సీపీఐ, సీపీఎం, ప్రజాపంథ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేయాలని కోరారు.

బెల్లంపల్లి కమిషనర్‌గా మల్లారెడ్డి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 : బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా జీ మల్లారెడ్డి నియామకమయ్యారు. ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా నారాయణఖేడ్ కమిషనర్‌గా పని చేస్తున్న మల్లారెడ్డి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

బెల్లంపల్లి ఏసీపీగా రవికుమార్

బెల్లంపల్లి రూరల్, ఫిబ్రవరి 13 : బెల్లంపల్లి ఏసీనీగా ఏ రవికుమార్‌ను నియమిస్తూ డీజీపీ రవిగుప్త ఉత్తర్వులు జారీ చేశారు. బెల్లంపల్లి ఏసీపీగా పని చేస్తున్న పంతాటి సదయ్యను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. రవికుమార్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్పెషల్‌బ్రాంచ్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని నెన్నెల, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా కూడా పని చేశారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

దండేపల్లి, ఫిబ్రవరి 13 : దండేపల్లి ఎస్ఐగా కే నరేశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. నేరాల నిరోధానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పర్యవేక్షణను చర్యలు తీసుకుటామన్నారు.

వర్గీకరణకు మద్దత ఇవ్వవద్దు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 13 : రాష్ట్రంలో ఏ, బీ, సీ, డీ వర్గీకరణకు మద్దతు ఇవ్వొద్దంటూ మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణలో మంగళవారం పలువురు మాల ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రం అందజేశారు. మాల మహానాడు ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. బీజేపీ కొంత మందికి డబ్బు ఇచ్చి, పదవుల ఆశ చూపి దళితుల మధ్యలో చీలిక తీసుకువచ్చి ఓట్ల శాతం పెంచుకునేందుకు ఒక వర్గాన్ని పెంచి పోషిస్తున్నదని దుయ్యబట్టారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను కలిసి కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, జాతీయ ఉపాధ్యక్షుడు ముత్తమాల పుల్లయ్య, జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పెరుమెల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత నెన్నెల

నెన్నెల, ఫిబ్రవరి 13 : బీఆర్ఎస్ మండల యువ నాయకుడు పుప్పాల రఘు స్మారక బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీ విజేతగా నెన్నెల జట్టు నిలిచింది. 15 రోజులుగా కొనసాగిన పోటీల్లో 45 జట్లు పాల్గొన్నాయి. నెన్నెల, కన్నెపల్లి జట్లు ఫైన్‌లో తలపడ్డాయి. విజేత జట్టుకు తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎస్ఐ శ్యాంపటేల్ రూ.15వేలు, రన్నర్ జట్టుకు రూ.7500 ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గణేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాగర్‌గౌడ్, కో-ఆప్షన్ ఇబ్రహీం, నాయకులు అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నిర్వాహకులు తోట సతీశ్, అన్వర్, గాజు ప్రవీణ్, అరున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సముదాయ సమావేశం

దండేపల్లి, ఫిబ్రవరి 13 : దండేపల్లి మండలం వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ నిర్వహణ, విద్యార్థులకు చదవడం, రాయడం, గణితంలో యదుర్వేద ప్రక్రియలు వచ్చేలా తగు కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందించిన ట్యాబ్స్‌ను పిల్లలకు ఉపయోగపడేలా వినియోగించాలన్నారు. రూం టూ రీడ్ రూపొందించిన లిట్రసీ క్రౌడ్ వెబ్‌సైట్‌లో పిల్లలకు సంబంధించిన కథల వీడియోలు, విద్యార్థులకు లైబ్రరీ పీరియడ్‌లో ఎలా చూపించాలో వివరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కే విజయలక్ష్మి, కో-ఆర్డినేటర్ ముత్తె మహేశ్, సీఆర్పీ ఉగ్గె రమేశ్, సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 13 : ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదినం సందర్భంగా మంచిర్యాలలో విగ్రహ ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని శివాజీ విగ్రహ సాధన సమితి సభ్యులు అన్నారు. విశ్వనాథ ఆలయంలో మంగళవారం వారు మాట్లాడారు. విగ్రహ ఏర్పాటుకు అనుమతుల కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులకు మూడేండ్ల నుంచి వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ సాధన సమితి సభ్యులు కర్ణకంటి రవీందర్, రామగిరి శ్రీనివాస్, అమిత్ కృష్ణ, మణి కంఠ, సందేశ్ గుప్తా, శ్రీకాంత్, భోగిని హరికృష్ణ, రాజు హిందూ బంధువులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 13 : శ్రీరాంపూర్ కాలనీలో జీప్ డ్రైవర్ సురం రమేశ్ అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబానికి మంగళవారం శ్రీరాంపూర్ కోల్‌బెల్ట్ జీప్స్, టాటా మ్యాజిక్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నిమ్మతి సమ్మయ్య రూ.11వేల సాయం అందించారు. ఉపాధ్యక్షుడు జాడి శ్రీనివాస్, సభ్యులు మల్లేశ్, బక్కయ్య, కుమార్, మోతె శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

మెరుగైన శిక్షణ అందిస్తాం

మందమర్రి, ఫిబ్రవరి 13 : సింగరేణి యాజమాన్యం సాంకేతిక, వృత్తి శిక్షణ కోర్సుల్లో మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణితో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని సిమ్‌టార్స్ భవనంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిపుణులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కో కోర్సులో 2 నుంచి 4 వారాల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 నుంచి 42 ఏండ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల యువతీ, యువకులు ఆన్‌లైన్‌లో సింగరేణి పోర్టల్ ద్వారా ఈ నెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రీజినల్ డైరెక్టర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇంటర్ ప్రెనివర్‌షిప్(ఆర్‌డీఎస్‌డీఈ) తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యువర్‌షిప్ సహకారంతో సీఎస్ఆర్ పథకంలో ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కాగా, 16న వివిధ కార్మిక సంఘాలు నిర్వహించ తల పెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనరాదని జీఎం మనోహర్ తెలిపారు. ఏరియా ఎస్వో టూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీవైపీఎం ఆసీఫ్, మైత్రేయబంధు పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌పై భయం వీడాలి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 13 : ఇంగ్లిష్ భాషపై భయం వీడి పదజాలాన్ని పెంపొందించుకొని ధైర్యంగా మాట్లాడే ప్రయత్నం చేస్తే పట్టు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. మంగళవారం జడ్పీ బాలికల పాఠశాలలో జిల్లా ప్రభుత్వ ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం (ఎల్టా) ఆధ్వర్యంలో ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలోని 8, 9వ తరగతుల విద్యార్థులకు జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. పలు సూచనలు చేశారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎల్టా సభ్యులు బాబ్జీ, జంబోజు సత్తయ్య, విజయలక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పెల్ విజార్డ్, డ్రామా పోటీల్లో ప్రతిభ..

జిల్లాస్థాయి స్పెల్ విజార్డ్ స్ట్రీం-1లో వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే శ్రీవైష్ణవి, స్ట్రీం-2లో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎం సంజన, డ్రామా విభాగం స్ట్రీం-1లో మంచిర్యాల జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థిని సాయివైష్ణవి, గ్రూప్, స్ట్రీం-2లో మంచిర్యాల కేజీబీవీ విద్యార్థిని మణి-సన గ్రూప్‌లు ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారు.

సెలవు పెట్టి డ్యూటీ చేసిన గురుకులం సిబ్బంది

బెల్లంపల్లి సీవోఈలో డ్యూటీ చేస్తున్న ఉపాధ్యాయురాలు

బెల్లంపల్లి రూరల్, ఫిబ్రవరి 13 : రాష్ట్ర ప్రభుత్వం వివిధ గురుకులాల్లోని ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురుకుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం బెల్లంపల్లిలోని సీవోఈ, బాలికల, కాసిపేట గురుకులాల ఉద్యోగులు మూకుమ్మడిగా సెలవులు పెట్టి, విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రిన్సిపాళ్లు ఐనాల సైదులు, సందన రాజస్వరూప, ఊటూరి సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజెప్పడంలో భాగంగా మూకుమ్మడిగా సెలవులు పెట్టి, విధులకు హాజరవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమస్యలను సాకుగా చూపి, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు అన్యాయం చేయబోమని తెలిపారు. ప్రభుత్వం గురుకులాల సిబ్బంది సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు.

కార